

మే డే ను విస్తృతంగా జరపండి

మహబూబ్ నగర్ : పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ మేడేను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా జరపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి పిలుపు ఇచ్చారు. శుక్రవారం సీఐటీయూ మహబూబ్ నగర్ జిల్లా విస్తృత సమావేశం సిఐటియు కార్యాలయంలో దీప్లా నాయక్ అధ్యక్షతన జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి హాజరై మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మే డే ను విస్తృతంగా మే ఒకటి నుంచి ఏడు వరకు వారోత్సవాలు జరపాలన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,విజయవర్ధన్, చంద్రకాంత్ ,సాధన, చంద్రమ్మ,సత్తయ్య, రాజ్‌కుమార్,వెంకటేష్ గౌడ్, రమేష్ మంజుల,వేణుగోపాల్ వెంకటయ్య ,వరదగాలన్న, గోనెల రాములు తదితరులు పాల్గొన్నారు

ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా రాములుయాదవ్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ అనుబంధకార్మిక సంఘం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన ఆటో యూనియన్ నాయకుడు రాములుయాదవ్ నియమితుల య్యారు. హైదరాబాద్ లో ఆలిండియా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ సింగ్,రాష్ట్ర అధ్యక్షులుసందీప్ రెడ్డి చేతులమీదుగా రాములు యాదవ్ నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాములుయాదవ్ మాట్లాడుతూ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా తన నియమకానికి సహకరించిన డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఐఎన్టీయూసీని మరింతగా పటిష్టం చేస్తామని అన్నారు.

సాగునీరు సమస్య తీరేదెప్పుడో..?

- భూ సేకరణ పూర్తయ్యేనా..
- ఎప్పుడు సాగు - నీరు వచ్చేది ఎప్పుడు ?
- సింగోటం గోపాల్ దీన్నే రిజర్వాయరుకు లింకు కాల్వ పూర్తి అయ్యేనా?
- పట్టించుకొని పాలకులు



రైతుల పొలాలలో తీసిన కాలువ..

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల ఉమ్మడి మండలంలోని వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి చివరి ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందక పంటలు ప్రతి సంవత్సరం ఎండిపోతుంటే రైతు సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం పార్టీ ,కాంగ్రెస్ పార్టీ , ఆధ్వర్యంలో అనేక పోరాటాలు రైతులు నిర్వహించారు. అప్పట్లో సాగునీరు ఎద్దడిని తీర్చేందుకు 2018లో సింగోటం, గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ కాలువ నిర్మాణ పనులకు ప్రతిపాదనలు జూపల్లి కృష్ణారావు ఉత్తం దృష్టికి తీసుకువెళ్లారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లాపూర్‌లో బహిరంగ సభలో కేసీఆర్ సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాలదిన్నె లింక్ కెనాల్ ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందిస్తామని సభలో చేప్పాడం జరిగింది. ఎన్నికలలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలిచి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. సింగోటం, గోపాల్దిన్నె లింకు కెనాల్ సుమారు 147 కోట్ల ను మంజూరు చేసి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావడం జరిగింది. సుమారు 19 కిలోమీటర్లు పొడవులో 6 మీటర్ల వెడల్‌లో కాల్వల నిర్మాణ పనులు చేపట్టేలాగా డిజైన్లు అధికారులు సర్వేలు చేశారు కూడా. 2020 సంవత్సరంలో రాఘవ బిఎస్‌ఆర్ కంపెనీకి పనులు రావడం జరిగింది. భూసేకరణ పనులు చేపడుతున్నాగానే బొల్లారం, వల్లభాపురం గ్రామాల మధ్య పనులు చేపట్టారు. కొంత కాలువ నిర్మాణం పనులు చేసి కాలువ నిర్మాణం కోసం గుట్టల మధ్య వంతెన నిర్మాణ పనులు పిల్లర్ దిమ్మలు నిర్మించి వదిలేశారు. సుమారు 10 కోట్ల పనులు చేపట్టడం జరిగిందని అధికారులు చెప్పారు. కానీ మొదట కాలువ నిర్మాణ పనులు సింగోటం రిజర్వాయర్ నుంచి గాని గోపాల్ దీన్నే రిజర్వాయర్ నుంచి గాని పనులు మధ్యలో బొల్లారం వల్లభాపురం మధ్యలో పనులు చేపట్టడం ఏంటని కొంతమంది ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు కొల్లాపూర్ మండలంలో సింగోటం, నర్సాయిపల్లి గ్రామాలు వీపన పనగండ్ల మండలంలోని కొర్లకుంట, బొల్లారం, వల్లభాపురం, సంగినేనిపల్లి, కల్వరాల గ్రామాల శివారులో లింకు కాలువ నిర్మాణం చేపడుతున్నారు. సింగోటం, నర్సాయిపల్లి నుంచి కొర్లకుంట వరకు సొరంగం ద్వారా రెండున్నర కిలోమీటర్లు కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు కొర్లకుంట, బొల్లారం వల్లభాపురం సంగినేనిపల్లి గ్రామాలలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ ప్రైవేటు భూములను సేకరించాల్సి ఉంది ఏ ప్రాంతాల నుంచి కెనాల్ నిర్మాణంలో ఎంతమంది భూములు కోల్పోతున్నారు రైతుల వివరాలను అధికారులు అంచనాలు వేశారు.కొంతమంది రైతుల తెలియకుండానే అధికారులు సర్వే చేసి రాళ్ల పాతడం జరిగింది. జిల్లా అధికారులు జిల్లా అధికారులు ఎమ్మెల్యే కొల్లాపూర్ బీరం బీరం హర్షవర్ధన్ రెడ్డి రైతులతో రైతులతో సమావేశాలు ఏర్పాటు కాల్వపనులకు కాల్వపనులకు సహకరించాలని కోరారు. రైతులు రైతులు తమకు మార్కెట్ ధరకు నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల ఎకరాకు ఐదు లక్షలు నష్టపరిహారం వస్తుందో రైతులకు అధికారులు వివరించడం జరిగింది. రైతులు భూసేకరణకు అడ్డు తలుగుతున్నారని కొన్ని రోజుల కిందట కొన్ని రోజుల కిందట వీ పనగండ్ల, చిన్నంబాయి మండలాల పోలీసుల బందోస్తమధ్య భూసేకరణ అధికారులు సర్వే నిర్వహించారు. రైతుల అడ్డు తలగడంతో సర్వే ను మధ్యలో చేసి వదిలేసి వెళ్లారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూడు నెలల కిందట కాలువ నిర్మాణ పనులను బృందం పరిశీలించారు. సంగి నేనిపల్లిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసితుల భూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎకరాకు 5 లక్షలు కాకుండా భూ సేకరణ చట్టం భూసేకరణ చట్ట0ప్రకారం 2013 ప్రకారం మార్కెట్ ధరకు మార్కెట్ ధరకు అనుగుణంగా అదనంగా 3 వంతు

రైతులు పండించిన పంటలకు సాగునీరందక పంటలు ప్రతి సంవత్సరం ఎండిపోతున్నాయి. కొల్లాపూర్ మండలంలో సింగోటం, నర్సాయిపల్లి గ్రామాలు వీపన పనగండ్ల మండలంలోని కొర్లకుంట, బొల్లారం, వల్లభాపురం, సంగినేనిపల్లి, కల్వరాల గ్రామాల శివారులో లింకు కాలువ నిర్మాణం చేపడుతున్నారు. సింగోటం, నర్సాయిపల్లి నుంచి కొర్లకుంట వరకు సొరంగం ద్వారా రెండున్నర కిలోమీటర్లు కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు.ఇప్పటికి పూర్తి చేయాలేదని ప్రజా సంఘాల నాయకులు కోరారు.

నష్టపరిహారం ఎకరాకు 45 లక్షలు చెల్లించాలని లేదా భూమికి బదులు భూమి కొనుగోలు చేసి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిబ్రవరి నెలలో వీపనగండ్లకు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం వచ్చినప్పుడు భూ నిర్వాసితులు సింగోటం గోపాల్ దిన్నె రిజర్వాయర్ కెనాల్ లో భూములు కోల్పోతున్న రైతులు సమస్యలను పరిష్కరించాలని సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రాన్ని అందజేశారు. సిద్ధిపేట నియోజకవర్గంలో రైతులకు ఏ విధంగా భూ నష్టపరిహారం చెల్లించారు. ఆ విధంగా చెల్లించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా వ్యవసాయ శాఖ జిల్లా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చొ రువ చూపి రైతులను ఆదుకోవలసిన పరిస్థితి ఎంతైనా ఉందని రైతులు తెలిపారు. సింగోటం గోపాల్దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ పూర్తి అయితే ఉమ్మడి మండలం చిన్నంబావి మండలంలో కొప్పునూరు, పెద్దమారూరు, పెద్ద దగడ ,లక్ష్మీ పల్లి ,చిన్నమారు వెల్టూరు అమ్మాయి పల్లి ,వెలగొండ ,అయ్యావారిపల్లి ,బెఖ్యం, పెంట్లవెల్లి మండలంలో గోప్లాపూర్, కొండూరు జెట్ ఫుల్, జాలుబాయి తండా గ్రామాలకు వీపనగండ్ల మండలంలో బొల్లారం సంగినేనిపల్లి, సంపత్రావుపల్లి తుంకుంట గ్రామాలకు రైతులకు సాగునీటి కష్టాలు తీరనిన్నాయి సుమారు ఈ మండలాలలో భీమ జూరాల కే ఎల్ ఐ కాలుల ద్వారా సంధానం చేసుకొని సుమారు 35వేల ఎకరాల్ల సాగునీరు ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు



మోడల్ ఎంసెట్ ,నీట్ పరీక్షలను జయప్రదం చేయండి



మహబూబ్ నగర్ : జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి 30 తేదీన నిర్వహించే మోడల్ ఎంసెట్ , నీట్ పరీక్ష ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి భరత్, ప్రశాంత్ కోరారు. శుక్రవారం ప్రతిభ జూనియర్ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ ఎంసెట్ ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్ పరీక్ష ఆన్లైన్లో ఉంటాయని తెలిపారు.నీట్ పరీక్ష ఇంజనీరింగ్ కళాశాల లో ఉంటుందని తెలిపారు.అందరు విద్యార్థులు ఉపయోగించు కోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు నెంబర్లు 9948241926, 9705985813, 8143201326 సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు

పేపర్ లీక్ వ్యవహారంలో మరో ఇద్దరి అరెస్ట్

గండీడ్ : మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మైబయ్య తనకొడుకు జనార్దన్ కోసం ఏఈ ఎగ్జామ్ పేపర్ ను డాక్య నాయక్ నుంచి 2 లక్షల కొనుగోలు చేసినట్లు ఆరోపణలున్నాయి.సిట్ అధికారులు శుక్రవారం తండ్రి కొడుకులను అరెస్టు చేసినట్లు స్థానికులు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



బాలానగర్ : మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపైలో బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి చలి వెంద్రం ప్రారం భించారు. బాటసారులు దాహార్తి ని తీర్చడానికి ప్రతి సంవత్సరం ఎండా కాలం లో బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎంపీడీఓ కృష్ణ రావు, కార్యదర్శి జగన్ నాయక్ పాల్గొన్నారు.

నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

మిడ్జిల్ : టిఎస్పిఎస్ పేపర్ లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడు తున్నబిఆర్ఎస్ ప్రభు త్వానికి నిరుద్యో గులు తగిన బుద్ధి చెబుతా రని పాల మూరు బిజెపి చంద్రశేఖర్‌జి,బి ఆర్ ఎస్ప్రభుత్వం తీరు పై మండిపడ్డారు. శుక్రవా రం మండల కేంద్రంలో బిజెపి జిల్లా కార్యదర్శి రాజే శ్వర్ స్వగృహ ంలో మండల అధ్య క్షులు నరేందర్‌లో సమావేశం నిర్వహించారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ : ఎమ్మెల్యే

గండీడ్ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండగని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం మసీద్ దగ్గర పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు తెలిపారు.అనంతరం ఎస్సీ కమిటీ హాల్ కు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీసభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, వైస్ఎంపీపీఈశ్వరయ్య గౌడ్,ఎమ్మార్వో జ్యోతి, ఇంతియాజ్,స్థానిక సర్పంచ్ చంద్రకళనరేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,సింగిల్ విండో డైరెక్టర్ అశోక్ గౌడ్,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,రమేష్ రెడ్డి,మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామనికి చెందిన గుర్రంపల్లి నారాయణ గౌడ్(92) అనారోగ్యంతో మరణించారు.ఖానాపూర్ గ్రామానికి చెందిన బాండ్ల పార్వతమ్మ (63) శుక్రవారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయాన్ని యువసేన సభ్యులు యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపిన వెంటనే ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఉపసర్పంచ్ ప్రియాంక చిరంజీవి, వార్డ్ మెంబర్ లింగమ్మ జనార్ధన్ గౌడ్, లాలు, కేశవులు రాజు గౌడ్, మల్లేష్, కృష్ణ, దేవయ్య వెంకటేష్, యాదయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, దేవయ్య గౌడ్ పాల్గొన్నారు.

వేసవిలో ఉచిత చెస్ శిక్షణా తరగతులు

మహబూబ్ నగర్ : ఈ వేసవి కాలంలో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సాయంకాలం వేళలు జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో ఈ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. మూడు విభాగాలు ఈ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు క్రీడలు విద్యార్థులకు ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అందుకు ఈ సదా అవకాశాన్ని పట్టణంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు.

ఎదిరలో ఇంటింటికీ ఉద్యోగం : మంత్రి శ్రీనివాస్ గౌడ్





మహబూబ్ నగర్ :మహబూబ్ నగర్ పరిసర ప్రాంతాలలో ఎదిర ఒకప్పుడు ఏరి పారేసిన ట్బండే ప్రాంతమని, ఇప్పుడు అన్ని రకాలుగా అభివృద్ధిచెంది ఇతరులకు అసూయ కలిగే విధంగా అభివృద్ధి సాధించిందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన ఎదిర సమీపంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈద్గాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ఎదిరకు అన్ని వైపులా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఒక మంచి రూపును తీసుకురావడం జరిగిందని అన్నారు. ఎదిర లో నివసిస్తున్న 42 కురుమ, యాదవుల కుటుంబాలకు ఉచితంగా ప్రభుత్వ ప్లాట్లు ఇచ్చారు. మూడు కోట్ల రూపాయలతో పాఠశాల నిర్మాణం, గిరిజన వసతిగృహం, ఇటుపక్క ఐటీ టవర్, మెడికల్ కళాశాల ,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మరో వైపు కేసీఆర్ ఎకో పార్కు, బైపాస్ రహదారి ఏర్పాటు చేశామన్నారు. అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు ఇచ్చామని తెలిపారు. మే 6వ తేదీన ఐ టి టవర్ లో అమెరికా, ఆస్ట్రేలియా, ఇతర దేశాలకు చెందిన కంపెనీలను ఏర్పాటు చేయబోతున్నారని తెలిపారు. ఎదిరలో ఇంటింటికి ఉద్యోగం ఇస్తామని, చదువును బట్టి కనీసం 25 వేల నుండి లక్షల రూపాయల జీతం పొందేలాగా అవకాశాలు కల్పించనున్నామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్, కౌన్సిలర్ ఉమర్ ,నసీరుద్దీన్ ,షబ్బీర్ ,మాజీ సర్పంచ్ జంగయ్య ఉన్నారు.

పండుగ వాతావరణంలో ఐటీ టవర్ ప్రారంభించుకుంటాం.

మే 6 తేదీన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఐటి టవర్ ను పండుగ వాతావరణంలో ప్రారంభించుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, ఇతర అధికారులతో కలిసి నిర్మాణం పూర్తి చేసుకున్న ఐటీ టవర్ ను మంత్రి శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు... ఒకప్పుడు తాగునీటికీ, సాగునీటికి ఇబ్బంది పడిన పరిస్థితి నుంచి నేడు అన్ని రంగాల్లో పురోగతి సాధించామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 14 లక్షలు మంది వలసలు వెళ్లే పరిస్థితి నుంచి నేడు స్థానికంగానే ఉపాధి అందించే స్థాయికి ఎదిగామని తెలిపారు. మే 6వ తేదీన ప్రారంభోత్సవ కార్యక్రమం నాడు అమెరికా, ఇంగ్లాండ్ కి చెందిన ఐటీ కంపెనీలు సైతం తమ కార్యకలాపాలు ప్రారంభిస్తాయని మంత్రి తెలిపారు. ఇతర దేశాల్లో స్థిరపడిన మహబూబ్ నగర్ యువతకు కూడా ఇక్కడే మంచి వేతనాలు లభిస్తాయని తెలిపారు. మహబూబ్ నగర్ కు చెందిన విదేశాల్లోని ఐటి పరిశ్రమలకు చెందిన వారు ఇక్కడ తమ వ్యాపార కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ జి రవి నాయక్, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, టీ ఎస్ ఐ ఐ సి జోనల్ మేనేజర్ రవి, తదితరులు ఉన్నారు

తూకంలో చిన్న తేడా వచ్చిన కఠిన చర్యలు.

ధాన్యం తోకంలో చిన్న తేడా వచ్చిన కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులకు చిన్న సమస్య కూడా తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో అధికారులు, రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు, రైతు సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి ప్రసంగించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 190 కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్లు, మంచినీటి సౌకర్యం, ఇతర వసతులన్నీ కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంఏ రహమాన్, ఆర్డీవో అనిల్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



అందత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ

నవ తెలంగాణ- మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజల అందత్వ నివారణే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారని, పేదల ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తు న్నారని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంచన పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అక్తర్ బేగం,ఎంపీటీసీ శంకరయ్య, తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌శేఖర్, మాజీ సర్పంచులు రవి,నర్సింహ,ఆంజనేయులు,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నర్సింలు, విజయ్ భాస్కర్, వైద్య సిబ్బంది జంగయ్య, పారిజాత ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు,టిఆర్ఎస్ నాయకులు శేఖర్‌రెడ్డి ,జంగయ్య, నర్సింహగౌడ్,బాలస్వామి,వినోద్ కుమార్ బచ్చయ్య,మల్లేష్ ,యాదయ్యా, నాగయ్య,పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ :గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండ లంలోని కంచనపల్లి గ్రామంలో సర్పంచ్ అక్తర్ బేగంతో కలిసి మండల పరిషత్ నిధులతో ప్రాథమిక పాఠ శాలలోఅదనపు గదుల నిర్మాణం కోసం 5,54, 000 రూపాయలతో అద నపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ శంకరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయులు విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు .

సీఈఐఆర్ పై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో సెల్ఫోన్ దొంగల ఆట కట్టిస్తామని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శుక్రవారం జూము మీటింగ్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్లో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సిఈఐఆర్ పై పూర్తి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. అందు కు గ్రామీణ ప్రజలకు సైతం అవగాహన కల్పిస్తున్నామన్నారు. దొంగలించబడిన లేదా పోయిన మొబైల్ ని తిరిగి పొందడానికి అప్లికేషన్ ఎంతో దోహద పడుతుందని తెలిపారు. ఈ జూమ్ మీటింగ్ లో అదనపు ఎస్‌పి, ఏ.ఆర్ శ్రీ సురేష్ కుమార్, డిఎస్పీలు మహేష్, రమణ రెడ్డి, మధు, లక్ష్మణ్, శ్రీనివాసుల, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె



జడ్చర్ల : ఐకేపీ,వీవోఏ లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి ఐదో కు చేరుకుంది. స్థానిక జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వం ఐదారు సంవత్సరాల నుండి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ సంవత్సరం జనవరి నెలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఐకెపి వివో లకు తక్కువ వేతనం ఉంది కాబట్టి 2100 పెంచుతానని మాట ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు. కార్యక్రమంలో రమేష్ రమాదేవి గౌతమి సరస్వతి భాగ్యలక్ష్మి ఫాతిమా యాదమ్మ ఇతరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : వివోఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వివోఏల సంఘం మండల అధ్యక్షురాలు సరిత ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం 5వ రోజు సమ్మెలో భాగంగా వీఎవోలు చెవిలో పువ్వుతో నిరాశన నిరసన తెలిపారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏలు దేవమని, శివలీల, మంజుల ,అంజమ్మ, రాణి, వివిధ గ్రామాలకు చెందిన విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అన్ని వర్గాలకు ప్రాధాన్యాత : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణలో అన్ని వర్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదరులకు శుక్రవారం ఒక ప్రకటనలో మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని కులాలు, మతాలకు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు చేస్తున్నామన్నారు. అన్ని వర్గాలాగే ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వ అండగా ఉంటుందన్నారు. షాదీ ముబారక్ కోసం రూ.2130.92 కోట్లు ఖర్చు చేశామన్నారు. 204 మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేసి, వాటిని రెసిడెన్షియల్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. మొత్తం 204 విద్యా సంస్థల్లో 107 బాలురకు,97 బాలికలకు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా 1,30,560 (బాలురు 68,480) బాలికలకు (62,0800) లబ్ది చేకూర్చామన్నారు. ఉన్నత విద్య పై చేపట్టిన ఆల్ ఇండియా సర్వే నివేదిక 2021 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మైనార్టీల సంఖ్య 2019 నుంచి 5.8 శాతం పెరిగినట్టు నివేదిక వెల్లడిస్తుంది అన్నారు. కేరళ(3 శాతం), వెస్ట్ బెంగాల్(3.8 శాతం) రాష్ట్రాలు తెలంగాణ తర్వాతి స్థానాల్లో నిలిచాయన్నారు. 2015-16 నుండి 2022-23 వరకు 2,975 మంది విద్యార్థులు సీఎం ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం కింద లబ్ది. ఈ పథకం కింద ఇప్పటివరకు రూ. 462.23 కోట్ల ఖర్చు చేశామన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

వనపర్తి వాసికి హైదరాబాద్ హైకోర్టులో గవర్నమెంట్ ప్లీడర్ నియామకం



నవ తెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి నివాసి అయినా కొమ్ము ప్రవీణ్ కుమార్ హైదరాబాద్ హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించారు ఈ నియామక పత్రాన్ని శుక్రవారం నాడు అడ్వకేట్ జనరల్ డి.ఎస్ ప్రసాద్ చేతుల మీదుగా నాడు ఆయన తీసుకున్నారు ప్రభుత్వ లీడర్ గా నియామకం అయినందుకు వనపర్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గంధం పరంజ్యోతి శుభాకాంక్షలు తెలిపారు.

కంటి వెలుగు క్యాంపు ప్రారంభం

నవతెలంగాణ- చిన్నంబావి



మండలం పరిధిలోని చిన్నమారూరులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగును శుక్రవారం చిన్నమారులో జెడ్పీటీసీ సభ్యురాలు వెంకట రమణమ్మ చిన్నారెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి తిరుమల్ రెడ్డి క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ హేమవర్ధన్ సూపర్వైజర్స్ నాగరత్నమ్మ, కలమ్మ, హెల్త్ అసిస్టెంట్ జహంగీర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వమి పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవ తెలంగాణ- వీపనగండ్ల

రైతుల సౌకర్యార్థం కోసమే వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల రైతుబంధు అధ్యక్షుడు ఎతం కృష్ణయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఐకేపీ ఆధ్వర్యంలో వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సంగినేనిపల్లి సర్పంచ్ మౌలాలి, ఎంపీడీవో కథలప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా కేంద్రాలను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజశేఖర్ రెడ్డి, మాధవస్వామి, మాజీ తుంకుంట సింగిల్ విండో వైస్ రవీందర్‌రెడ్డి, బీరయ్య, ఏఈవోలు నాయకులు మీసాల మోహన్, చిన్నారెడ్డి, వైయస్ వెంకటయ్య, గోపి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ ఆరో వార్డు నందు శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ గడ్డమీద యాదమ్మ ఆంజనేయులు వారి ఆశీస్సులతో ముస్లిం కుటుంబాలకు వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పేద ప్రజలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో శ్రీనివాసులు, నరసింహ, గౌతం, క్రాంతి, చరణ్, వినోద్, నవీన్, కాజా, హర్ష పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ- పెబ్బేరు

కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి , జెడ్పీటీసీ పెద్దింటి పద్మ వెంకటేష్ స్థానిక సర్పంచ్ జూదం వెంకటేష్ స్థానిక వైద్య అధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి అన్నారు. మండలం పరిధిలోని కొత్త సుగురులో శుక్రవారం కంటి వెలుగును వారు ప్రారంభిచారు. కంటి వెలుగు క్యాంప్‌లో అరురోజులు ఉంటుందని స్థానిక వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూర్యనారాయణ, రాజశేఖర్, తిరుపతయ్య, నందితా,జయశ్రీ ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

5 జి సేవలు ప్రారంభం



నవ తెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని స్మార్ట్ దగ్గర శుక్రవారం రిలయన్స్ జియో నెట్వర్క్ 5 జి సేవలను వనపర్తి లో అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత వేగవంతమైన డేటా సర్వీస్ అందించే నెట్వర్క్ వనపర్తిలో ప్రారంభం అవడం ఎంతో శుభదయం అని ఈరోజు ఇంటర్నెట్ అనేది ప్రతి ఒక్కరికి అవసరం ఉందని ఇప్పుడు ఇంటర్నెట్ అనేది నిత్యవసర వస్తువు లాగా మారిందని ఇలాంటి సేవలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా రిలయన్స్ కంపెనీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.డి.బాసిద్ అసిస్టెంట్ మేనేజర్ క్రాంతికుమార్ డిస్ట్రిబ్యూటర్ గోవింద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పెబ్బేరు : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రంగాపురంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ ఆవుల శైలజ, జెడ్పీటీసీ పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. అదేవిధంగా రైతులు తాము పండించిన ధాన్యానికి సంబంధించిన తేమ శాతం 17శాతానికి మించి ఉండొద్దని రైతులకు వివరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కురుమూర్తి, వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లస్వామి, గోవిందు, మన్నెం,పిట్ట నాగేంద్రం, అంబేద్కర్ హామాలి సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యాక్షుడు బాపనపల్లి మోహన్, బాలస్వామి, బెరికి లక్ష్మణ్, కాటేపోగు రామాంజనేయులు,పెద్దింటి రమేష్, బీసన్న, నాగేష్, మిద్దె గట్టు, మొగులన్న, అంజి, వెంకటేష్, నితిన్, సంధ్యపోగురాజు, శ్రీకాంత్, బీసన్న కురుమన్న, నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి : కలెక్టర్



నవ తెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. వైద్యశాలపై పలువురు రోగులతో మాట్లాడారు. రోగులకు మంచినీరు ఆహారం ప్రాథమిక చికిత్స ఉంటే అంశాలపై ఆరాధిశారు. శస్త్ర చికిత్సలు, దీర్ఘకాలిక రోగులకు అందించే సేవలపై సమీక్షించారు. అనంతరం వనపర్తి మున్సిపాలిటీలోని కందకం దగ్గర ఏర్పాటు చేస్తున్న కూరగాయల మార్కెట్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

వనపర్తి : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని తూర్పు తాండలో వాటరింగ్ డే సందర్బంగా చెట్లకు నీళ్లు పోసి ప్రతిరోజూ ఉదయం సాయంత్రం నీరు పట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెట్లను వేసవిలో రక్షించలన్నరు. అలాగే పెద్దమందడి మండల పరిధిలోని జంగమాయిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించిన కలెక్టర్ ఉపాధి కూలీల వివరాలు తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు త్రాగునీరు తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం పెద్ద మందడి మండల పరిధిలోని జంగమాయిపల్లి గ్రామంలోని అంగన్ వాడి సెంటర్ 2 ను ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్‌వాడీ టీచర్ శ్రీ లక్ష్మీని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సమావేశాలే కీలకం : కలెక్టర్

వనపర్తి : గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీ సమావేశాలు ఎంతో కీలకమైనవని ప్రతి గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు శుక్రవారం ఐడిఓసి హాల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, పల్లె ప్రగతి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్యం త్రాగునీరు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ సభ్యులు కృషి చేయాలన్నారు. ఓడిఎఫ్ గ్రామాలుగా గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలోని సమస్యలు అభివృద్ధి తెలుస్తాయని అన్నారు. వైకుంఠధామాలలో అన్ని ఏర్పాట్లు ఉండాలన్నారు. డంపింగ్ యార్డను ఉపయోగంలోకి తీసుకువచ్చి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అధికారి పూర్తి వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో డిఆర్డి. ఏ.డిఎల్పిఓ ఏపీడి ఎంపీఓలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ. లక్షా రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

వనపర్తి : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ హామీని అమలు పరచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణలో టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తమ ప్రభుత్వం రైతు రుణమాఫీగా లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ నేటికీ రైతులకు ఇచ్చిన ఆమె పూర్తిగా అమలు చేయలేదని ఘోరంగా విఫలమైందని ఘాటుగా విమర్శించారు. అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ రైతులని పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చాక రైతులను మభ్యపెట్టి నాలుగు విడతలుగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిందని అయినా నేటికీ చాలామందికి రుణమాఫీ చేయలేదని విమర్శించారు. నేటికీ 50వేల వరకు రుణమాఫీ కాలేదని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం బ్యాంకుల్లో రుణాన్ని మాఫీ చేస్తుందని, రైతులు అప్పులను రెన్యువల్ చేయించుకోకపోవడం తో బ్యాంకులో అధిక వడ్డీలు పెరిగాయన్నారు. సివిల్ స్కోర్ తగ్గడంతో రైతులు డిపాల్టర్ అయ్యారని గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం హామిని నెరవేర్చాలని కోరారు.

దుంపాయి కుంట ప్లాట్లను క్రమబద్ధీకరించాలి :సీపీఐ(ఎం)



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింతలోని దుంపాయి కుంట ప్లాట్లను జీవో నెంబర్ 58, 59 ప్రకారం ప్లాట్లను క్రమబద్ధీకరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్లాట్లప్రదేశంలో లబ్ధిదారులతో కలిసి వారు మాట్లాడుతూ. 2020 జూన్ 2 నాటికి స్థలాలో ఆక్రమణల్లో ఉన్న వారందరికీ ప్లాట్లను వారికి సొంతంగా క్రమబద్ధీకరించాలని ఆ విధంగా జీవోలు తీసుకువచ్చారని దీనికిగాను మీ సేవ కేంద్రాలలో 1000/ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని నిబంధన సరికాదని,ఉచితంగా అప్లికేషన్ పెట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది నెలలుగా ప్రజలు గుడిసెలు వేసుకొని జీవన కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. గుడిసెలు వేసుకున్న ప్రజలందరికీ జీవో 58 59 ప్రకారం క్రమబద్ధీకరించాలని కోరినారు. ప్లాట్ల లబ్ధిదారులందరికీ మూడు లక్షల రూపాయలు అందించి అక్కడే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 58 59 లోపల తొలగించిన ప్రజలకు ఉన్న అడ్డంకులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు మహమూద్, రమేష్ ,బి వెంకటేష్, శ్యాంసుందర్ ,ఏ బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సూచనలు పాటించాలి: జిల్లా సివిల్ జడ్జి



పెబ్బేరు : రైతులు వ్యవసాయ సూచనలు పాటించాలని పంటల సాగులో దిగుబడులు సాధించాలని వనపర్తి జిల్లా సివిల్ జడ్జి రజని అన్నారు. వ్యవసాయ శాఖ పెబ్బేరు మండలంలోని జనంపల్లి గ్రామం రైతు వేదిక వద్ద శుక్రవారం వనపర్తి జిల్లా సివిల్ జడ్జి రజని ఆధ్వర్యంలో రైతు సోదరులకు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ అనే వాటి మీద రైతు సోదరులకు న్యాయ సలహా సూచనలు వాటిని సందేహాలను ఆమె వివరించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం రైతు సోదరులు తమ పంటను విత్తనం వేసినప్పుడు నుంచి పంట చివరి వరకు ఏమైనా ఆటుపోటులు అనగా నష్టం కలిగిన రైతుల ఏ విధంగా న్యాయం చేకూర్చాలని వాటిమీద విత్తనం ఫెయిల్ కావడం, పంట పూర్తిగా రాకపోవడం, పురుగులు, ఎరువులు కల్తీ సంబంధించిన తదితర వాటిపై ఏ విధంగా రైతులకు న్యాయం చేకూర్చాలని వాటిపై న్యాయ సలహాదారులు మీ వెంట ఉంటారని రైతులకు వివరించారు. అదేవిధంగా అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రజని, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యం బాబు మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి, ఏఈఓ నరేష్, న్యాయవాదులు శ్రీనివాస్ గౌడ్, రామ్ దొల్లి, కృష్ణయ్య , గ్రామ సర్పంచ రాజ వర్ధన్ రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు సత్య రెడ్డి, రాముడు, తిరుపతయ్య, గ్రామ పెద్దలు రామచంద్ర రెడ్డి, బీచుపల్లి, వెంకటన్న, విష్ణు,రాముడు, కేశవులు, సుధాకర్ పాల్గొన్నారు.

ఐకేపీ, వీవోఏల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ- వనపర్తి

ఐకెపి వివోఏ లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని ఐద్వా వనపర్తి జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట ఐకెపి వివో ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 5వ రోజుకు చేరుకుంది. వారికి సమ్మెకు ఐద్వా పక్షానమద్దతు కలిపి మాట్లాడారు.మద్దతు తెలిపిన ఏ లక్ష్మి మాట్లాడారు. ఐకెపి వివోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని ,గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వివోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు , ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం మండల కార్యదర్శి కవిత ,మండలం అధ్యక్షులు దేవేందర్, కోశాధికారి చందు, ,నాయకులు భరత్, హైమావతి, బాలీశ్వరమ్మ,శాంతాదేవి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: ఐకేపీ, వీవోఏల సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలో ఐదు రోజులుగా చెవులో పూలు పెట్టుకొని వంటి కాలుపై నిలబడి నిరసన నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు.. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 26వేల రూపా యలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సాధారణ భీమా 10 లక్షలు , ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సెర్ప్ నుంచి ఐడెంటి కార్డులు ఇవ్వాలని, అర్హులైన వీవోలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. తదితర డిమాండ్ల సాధన కోసం నిరవధికంగా సమ్మె చేస్తున్నామని ఈ సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర కోశాధికారి అలివేల, నాయకులు దేవరాజు, శంకర్ నాయక్, రాణి, లక్ష్మి, లత, శ్రీ నాగన్న, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట మదనపురం వివోఏలు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మదనపురం కొత్తకోట మండలాలకు చెందిన వీవోఏలు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సమ్మె శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వీవోఏలకు గుర్తించి సెర్ప్ ఉద్యోగులుగా ప్రకటించాలని కనీస వేతనం నెలకు ర. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏల సంఘం అధ్యక్షుడు నరసింహ, చంద్రాయుడు, నరేష్, శ్రీను, శ్రీహరి, వెంకటేష్, నారాయణ, మన్యం, అలివేల, స్వప్న, శ్రీలత, జానకమ్మ, జయమ్మ, అరుణ, సంధ్య , మంజులత, శివాని, శారద పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయం ముందు ఐకేపీ, వీవోఏ లు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ5వ రోజు సమ్మె కొనసాగుతుంది. మండల సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం చేసే వరకు ఆందోళన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు రవీందర్ రామస్వామి, నాగయ్య, సత్యం, పుష్పావతి, సత్యం, పుష్పావతి, జ్యోతి, రామన్‌గౌడు, పరశురామన్‌గౌడ్, పరశురాముడు పాల్గొన్నారు.

వనపర్తి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి ఐకేపీ, వీవోఏలు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా రేవల్లి మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి ఐదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐకెపి వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వీవోఏలు రమేష్, ఓం ప్రకాష్, మద్దిలేటి, తిరుపతి నాయక్, వెంకటమ్మ, సౌజన్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 22 నుంచి విద్యార్థులకు వేసవి శిబిరం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహబూబ్నగర్ ఈస్ట్ రీజియన్ లలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఏప్రిల్ 22 నుంచి మే 6 వరకు విద్యార్థిని విద్యార్థులకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్ సిఓకే వనజ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెండు సొసైటీలకు చెందిన టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ మరియు టీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ 200 మంది అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మూడు సొసైటీలకు చెందిన 200 మంది బాలికలకు 15 రోజులపాటు వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ వేసవి శిబిరంలో విద్యార్థులకు మనవి కోసం సృజనాత్మకత పెంపొందించేందుకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని మహబూబ్‌నగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి కే వనజ తెలిపారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ -పాన్‌గల్

నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మతలని ఎంఈవో లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లిలో లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై నాగన్న, వీపనగండ్ల ఎస్సైరామన్‌గౌడ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జితేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలలు రేపటి నిర్మతగా ఎదగాలని వారు అన్నారు. విద్యార్థులు చక్కటి మార్పు కోసం సమాజం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏం బాల్యనాయక్, తెల్లరాళ్లపల్లి గ్రామ సర్పంచ్ రేణమ్మ, మాజీ సర్పంచ్ ఏం కృష్ణయ్య, లిటిల్ స్టార్ ప్రిన్సిపాల్ శేఖర్‌యాదవ్, ఆంజనేయులు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సమస్యలపై వినతి

ఆత్మకూరు : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌కి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వినతి పత్రం అందజేశారు. అంతకుముందు పలు సమస్యలపై కమీషనర్‌తో చర్చించారు. అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కె ప్రశాంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ..ఆత్మకూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై సమస్యలపై చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు విస్తరణలో ఒక ప్రాంతంలో 28 ఫీట్లు కొన్ని ప్రదేశాలు 26 కొన్ని ప్రదేశాల 31 ఈ విధంగా ఈ విధంగా రోడ్డు విస్తరణ ఉన్నట్లు తమకు సమాచారం ఉందని, కొందరి కొన్ని ప్రాంతాల్లో టీఆర్ఎస్ నాయకులకు డబ్బులు తీసుకొని అనుమతులు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. రోడ్డు డివైడర్ కు 31 ఒకవైపు ఫీట్లు కచ్చితంగా ఉండాలని, కానీ కొన్ని ప్రదేశంలో అలా లేదాని వారు ఆరోపించారు. వీటన్నిటిపై పూర్తి వివరాలు ఇవ్వాలని కమిషనర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, నాయకులు నాయకులు చెన్నయ్య, బాలగౌడ్, షబ్బీర్ అహ్మద్ జబ్బర్, ఈర్లదిన్నె శ్రీనివాసులు పాల్గొన్నారు.

నోటీసులను ఉపసంహరించుకోవాలి : దుకాణాదారులు



నవతెలంగాణ- ఆత్మకూరు

దుకాణాలకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించువాలని దుకాణదారులు జావిద్, గౌస్ ఖాన్ , లింగరాం, నరసింహులు అన్నారు.ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఆర్ అండ్ బి ప్రధాన రహదారి ప్రక్కన స్థలాలలో దుకాణాల సముదాయం వారు శుక్రవారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ రమేష్ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇట్టి దుకాణాల సముదాయం 2000 సంవత్సరంలో నిర్మించుకొని చిరు వ్యాపారం చేస్తున్నామని, ఇట్టి షాపులకు గురించి మీతో చేయి మనమేమనగా తేదీ 20.04.2024, కార్యాలయం నుండి నోటీసు వారం రోజుల ఖాళీ చేయమని జారీ చేశామన్నారు.ఇందులో మొత్తం దాదాపు 66 దుకాణాల సముదా యమన్నారు.అప్పట్లో డబ్బాలను స్వచ్ఛందంగా తొలగించుకొని మాకు ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్లో ఖాళీ స్థలాల్లో స్వయంగా సొంత ఖర్చులతో దుకాణ సముదాల నిర్మించుకున్నామన్నారు. అతి దుకాణాలతో వివిధ వ్యాపారాలు చేసుకుని కుటుంబాలకు పోషించుకుంటున్నామని గతంలో పురపాలక పాలకవర్గం చేసిన తీర్మానాన్ని అంగీకరిస్తూ ఒప్పందం మేరకు ప్రతినెల 500 రూపాయలు సహితం చెల్లిస్తున్నామని తెలిపారు. మా దుకాణాలు గతంలో పురపాలక సిబ్బంది ఆదేశాలు మేరకు దుకాణాలను ముందు నిర్మాణం చేపట్టిన షెడ్ లను తీసివేశారన్నాంరు.ఈ నేపథ్యంలో నోటీసులను ఉపసంహరించుకొని పాలకవర్గ సమావేశపరిచి మా దుకాణాలను కాపాడాలని కోరారు. రులు గొల్ల శ్రీను, నరేష్,రాము, పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

పెబ్బేరు : రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు. మసీద్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ఉపవాస దీక్ష చేపట్టారు. తలపై టోపీ ధరించి ఆద్యంతం చిరునవ్వుతో అభివాదం చేస్తూ కనిపించారు. ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్,మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్,అచ్యుత రామారావు, రాజశేఖర్, గోల్డ్ బాలస్వామి,సితార వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి,మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, కురుమన్న,అల్లిపిర్,భీష్మ నాథమయ్య,కిషోర్ రెడ్డి,నవీన్,అఖిల్,జుర్రు వెంకటేష్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
3
శనివారం 22 ఏప్రిల్ 2023



అంబేద్కర్ చరిత్ర పుస్తకాల పంపిణీ



నవ తెలంగాణ -అచ్చంపేట

ఉప్పునుంతల లోని ప్రభుత్వ పాఠశాలలో ఐదోతరగతి విద్యార్థులకు మేకల రామచంద్రయ్య అనే వ్యక్తి విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను, పెన్నులు, బాక్సులను శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కట్ట సరిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐదోతరగతి విద్యార్థులు పాఠశాలతో, ఉపాధ్యాయులతో, విద్యార్థులతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకం చదివి స్ఫూర్తి పొంది బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం దాత రామచంద్రయ్యను ఉపాధ్యాయులు, సర్పంచు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ , రామచంద్రయ్య ఉపాధ్యాయులు బాలమణి, వెంకటేష్ , వార్డు మెంబర్ భాస్కర్, నిరంజన్, శేఖర్, మల్లేష్, స్వామి, పరమేశ్ రామస్వామి, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

వెల్దండ: మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన శేఖర్ పేరిట మంజూరైన రూ. 95 వేల ఎల్‌ఓసీ చెక్కును శుక్రవారం హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

26న కంటి చికిత్సశిబిరం

నవతతెలంగాణ- కందనూలు

జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఈ నెల26న ఉదయం 10 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోర గల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్స్‌క్లబ్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు బీపీ, షుగర్, కరోనా పరీక్షలు, తప్పనిసరిగా చేయించుకోవాలని వాటి రిపోర్ట్స్, ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు 9440454284, 8106 3333 24కు సంప్రదించాలని కోరారు.

న్యూట్రిషన్ కిట్ అమలుపై రాష్ట్ర బృందం పర్యవేక్షణ

కందనూలు: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాలమేరకు శుక్రవారం పెద్ద ముద్దునూరు పీహెచ్‌సీని రాష్ట్రబృందం మనీ ప్రసన్న బెహరా, సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో గర్భిణుల, బాలింతలతో న్యూట్రిషన్ కిట్లు గురించి అడిగితెలుసుకున్నారు. పీహెచ్‌సీలో న్యూట్రిషన్ కిట్లు స్టోర్‌రూం రికార్డులు పరిశీలించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ మా ట్లాడు తూ.. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు దేవుడిచ్చిన వరం అన్నారు. ఈ న్యూట్రిషన్ కిట్లు 21 డిసెంబర్ 2022న ప్రారంభమైనప్పటినుంచి జిల్లా లో రక్తహీనత లోపంతో బాధపడుతున్న వారు చాలా తగ్గిపో యారన్నారు. గర్భిణులు, బాలింతలతో న్యూట్రిషన్ కిట్లు, ఆరోగ్య సమస్యలపై చర్చించి వారి అభిప్రాయాలను వీడియో ద్వారా చిత్రీకరించారు. రాష్ట్ర బృందం సభ్యు లు మనీ ప్రసన్న బెహరా, సురేష్, సిబ్బంది ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణమోహన్, డీపీవో రేణయ్య, డీడీఎం సందీప్, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నిరంజన్ ఉన్నారు.

'చలో హైదరాబాద్' ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్

అచ్చంపేట రూరల్: తెలంగాణ ఆల్ హమాలి కార్మికుల ఫెడరేషన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో 29న లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడిని చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని పౌరసరఫరాల సంస్థ గోదాం హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పా టుచేసి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. 55 సం వత్సరాల పైబడిన హమాలి కార్మికులకు అందరికీ రూ. 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలనీ, ప్రభుత్వంతో సంబంధం ఉన్న మార్కెట్ యార్డు సివిల్ సప్లై బేవరేజ్ ఎఫ్‌సీఐ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ హమాలీలను నాల్గోతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్మికుల యూనియన్ నాయకులు పెద్ద జంగయ్య, చంద్రయ్య, రాము, తిరుపతయ్య, రేనయ్య, బక్కయ్య, చిన్న జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా జరగాలి

కందనూలు: ఏప్రిల్ 25 నుంచి ప్రారంభమవుతున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదోతరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకు ఇన్విజి లేటర్ మొదలుకుని అన్నిస్థాయిల్లో నిర్వాహకులకు పారదర్శకంగా విధులు కేటాయించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డా. ఎం.శ్రీధర్‌శర్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీఈవోకి వినతిపత్రం అందజేశారు. వేసవి సెలవుల్లో నిర్వహించే ఈ విధులకు సంపాదిత సెలవులు పొందే అవకాశం ఉన్నందున సహజంగానే కొందరు ఉపాధ్యాయులు ఆశావహులుగా ఉత్సాహంగా ఉంటారని, కానీ ప్రతీసారి అనుకూలమైన కొద్ది మందికి మాత్రమే విధులు కేటాయించడం సరైంది కాదని, పరీక్షల నిర్వహణావసరాలకు అనుగుణంగా అందరికీ అవకాశం కల్పించాలన్నారు. ఈ విషయాలను సమ గ్రంగా పరిశీలించి సీనియారిటీ ప్రాతిపదికన విధులు కేటాయించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

గుణాత్మక విద్యకు మారుపేరు జవహర్ నవోదయ విద్యాలయం

- డీఈవో డాక్టర్ గోవిందరాజులు

బిజినేపల్లి: వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం గుణాత్మక విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని డీఈవో గోవిందరాజులు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని వట్టెంగ్రామ పరిధిలో ఉన్న జవహర్‌నవోదయ విద్యాలయ 29వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. జవహర్ నవోదయ విద్యాలయాలో ఆరోతరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకూ చదువు, వసతి, నాణ్యమైన భోజనం ఉచితంగా అందిస్తూ ఒత్తిడిలేని విద్య, ఆటపాటలతో వికాసానికి పెద్దపీట వేసే గుణాత్మకమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయ అధ్యాపక బృందానికి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథి డాక్టర్ సుధా కర్‌లాల్ మాట్లాడుతూ.. విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధితోపాటు సమాజానికి దోహదపడేలా ఉండాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులు గోవిందరాజులు, సుధాకర్‌లాల్, ఆర్‌అండ్‌బీ ఈఈ భాస్కర్, ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ కుమార్‌ల చేతుల మీదుగా పాఠశాలల విద్యార్థుల అకాడమిక్, గేమ్స్‌లో చూపిన అత్యుత్తమ ప్రతిభ ఆధారంగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి చెక్కు అందజేత

వెల్దండ: మండల పరిధిలోని గానుగట్టు తాండ గ్రామపంచాయతీ పరిధిలోని బద్రి గాని తండా హనుమాన్ దేవాలయా అభివృద్ధి పనులకు చైర్మన్ రాఘవేందర్ రెడ్డి రూ.30 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గానుగట్టు తండా దేవాలయ అభివృద్ధికి రూ.1.80 లక్షలు ఇప్పటివరకు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తండా ప్రజలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

పెద్దకొత్తపల్లి: అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే బీరం అన్నారు. మండల కేంద్రంలోని సాతాపూర్ గ్రామానికి చెందిన ఏ రమేష్ అనే వ్యక్తి మండలంలోని సాతాపూర్‌కి మెరుగైన వైద్యంకోసం చేయూత నివ్వాలని ఎమ్మెల్యేని అడిగిన వెంటనే స్పందించి సీఎంఆర్ పథకం కింద రూ. లక్షా ఎల్‌వోసీని మంజూరు చేయించి శుక్రవారం బాధితుడి కుటుం బానికి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గణేష్‌రావు, సాతాపూర్ మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు గుజ్జల పరమేష్, బీఆర్‌ఎస్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి



తెలకపల్లి: మండల కేంద్రంలోని సీఎల్ ఆర్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల కు ఏర్పాటుచేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసు కోవాలని ఎంఈవో ఎస్ చంద్రుడు నాయక్ అన్నారు. శుక్రవారం సీఎల్ఆర్ విద్యా సంస్థలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేం దర్ రెడ్డి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా తెలకపల్లి మారుమూల ప్రాం తాల విద్యార్థులకు ఉచిత నైపుణ్య విద్యను అందిస్తూ నేడు విద్యాసంస్థ అధ్యక్షు డు సి శ్యాంసుందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్య కు దీటుగా ఈ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఆంగ్ల మాధ్యమంలో మె రుగైన విద్యను అందించడం కోసం కృషి చేయనున్నట్లు వారు తెలిపారు ఈ కా ర్యక్రమంలో విద్యాసంస్థ కరస్పాండ్ వి రాజ మహేందర్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు పర్వత్ రెడ్డి రాజేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, బి శ్రీనివాసులు, ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ ఏం ప్రకాష్‌రెడ్డి, ఎస్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



కందనూలులో..



తెలకపల్లిలో..

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ -కందనూలు

వీవోలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గత ఐదురోజులుగా సమ్మె చేస్తున్న ఐకేపీ, వీవోఏలకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రక టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీసవేతనం రూ.26 వేలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐకేపీ, వీవోఏలా సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాం డ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వీవోఏల సంఘంతో సమస్యల పరిష్కా రం కోసం చర్చించాలని కోరారు. న్యాయమైన తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వీవోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పొదిలి రామయ్య, వీవోఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సుమతి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : రాష్ట్రంలో ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వీవోఏల సంఘం జిల్లా కో-శాధికారి మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వీవోఏల దీక్షలలో పాల్గొని వారు మాట్లాడుతూ.. వీవోఎలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ. 26 వేల రూపాయలను ప్రకటించాలని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీర్పు నిరసనగా వీవోఏలు చెవిలోపులతో దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కో-శాధికారి మల్లేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా కో-శాధికారి మల్లేష్‌తోపాటు మండల అధ్యక్షురాలు కార్యదర్శి ఉపాధ్యక్షులు ఖాజాజి, వీవోఏలు నీలమ్మ, భాగ్య ఉమా, శివ, అంజలి, భార్గవి, మహాలక్ష్మి, విజయలక్ష్మి, గిరిజమ్మ, పరహత్ బేగం, తదితరులుపాల్గొన్నారు.

వెల్దండ: వీవోఏల ఐదోరోజు సమ్మెలో భాగంగా చెవిలో పూలు పెట్టుకొని కార్మికులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరంలో దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు మహిపాల్, జంగమ్మ, వనిత, శ్రీశైలం, సందీప్, జ్యోతి, అలివేలు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణ కేంద్రంలో ఐకేపీ, వీవోఏ సంఘం వారు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం ఐదోరోజున రంగినేని అభిలాష్‌రావు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐకేపీపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించా లని, కనీస వేతనం, ఐడీ కార్డులు ఇవ్వాలని, అదేవిధంగా ఆరోగ్య భీమా లాంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తేనే తమ యొక్క సమస్యలు తీరుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ, వీవోఏల, సీఐటీయూ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు: వీవోలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం జిల్లా నాయకులు శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గత ఐదురోజులుగా సమ్మెచేస్తున్న ఐకేపీ, వీవోఏలకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈఎస్ఐ, భీమా సౌకర్యం లాంటి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సరస్వతి, నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : అర్హులైన వీవోఏలను సీసీలుగా గుర్తించాలని ఐదోరోజు మండల కేంద్రంలో చెవిలోపూలు పెట్టి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో గ్రామీణ ప్రాంతంలో మహిళలకు తెలంగాణ అనే వాయిస్ను తీసుకెళ్లి విషయంలో వీవోఏలే కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రభుత్వం వీవోఏల డిమాండ్లు పరిష్కారం చేసి కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదో రోజు నిరవధిక సమ్మెకు వీవోఏ మద్దతుగా ఇప్పలపల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు ఏ జ్యోతి, కార్యదర్శి యాదమ్మ, గొరిట గ్రామ సంఘం నుంచి వీవోఏల కార్యదర్శి నరసమ్మ మాజీ అధ్యక్షురాలు నారమ్మ సంఘీభావం తెలిపారు. కళావతి, జ్యోతి, కళ్యాణ్, అరుణ, సుజాత, ఇందిరా, మౌనిక, లక్ష్మి, సలేహ, యాదమ్మ నాగమణి ఉన్నారు.

అచ్చంపేట : ఐకేపీ, వీవో ఏల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాజీపేటలో..



వెల్దండలో..



బల్మూర్‌లో..

రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

వంగూరు: మండలం పోల్కంపల్లిలో ఎంపీ పోతుగంటి రాములు నిధులు ద్వారా మంజూరైన రూ. 5 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డును పనులను ముఖ్యఅతిథిగా మండల బీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణరావు, సర్పంచ్ చెన్నయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేవ సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రేణుగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బూదూరిసాయన్న, రవీందర్, నరేందర్‌గౌడ్, డొక్కు వెంకటయ్య, కాశీనాథం, అంకు వెంకటయ్య, స్కూల్ చైర్మన్ సుర్వి బాలయ్య, జూపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజేషన్ చేయాలని వినతి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాల పరిమితి పూర్తయిందని, వారిని వెంటనే రెగ్యూలరైజేషన్ చేసి న్యాయం చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజేశ్వర్ కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. జూనియర్ పంచాయతీ అధికారులుగా 2018, ఆగస్టు నెలలో నియామకం చేయడం జరిగిందని, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎంతో ముందుచూపుతో పంచాయతీ కార్య దర్శుల వ్యవస్థను ఏర్పాటుచేసి నియామకం చేయడం గొప్ప విషయంగా మేమం దరం సంతోషపడ్డామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యద ర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టు పంచాయతీ కార్యద ర్శులు మొత్తం 9,350 మంది ఉన్నారని, వారి నియామకం వలన గ్రామాల అభి వృద్ధికి దోహదకారి అయ్యిందన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ పంచా యతీ కార్యదర్శులందరినీ జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేయాలని, మృతిచెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 28 నుంచి నిర వధిక సమ్మె చేయడానికి తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ నిర్ణయం చేసిందన్నారు. సమ్మెను నివారించే క్రమంలో జూనియర్ పంచాయతీ కార్యద ర్శులను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎమ్మెల్యే గు వ్వల బాలరాజు ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. సమస్య పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్, గంగారం, మహేష్, శ్వేత, మంజుల, భీముడు, విష్ణు, నాగేష్, సురేందర్, శేఖర్, ఫజల్, సమీర్, హరి, బాలస్వామి, చంద్రశేఖర్, బీమ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.



వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ మోతిలాల్

నవతెలంగాణ -కందనూలు

జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా అమలు చేసి, కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 48 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సుఖజీవన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన శిక్షణ సదస్సు నిర్వహించారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఎండాకాలం 2022 బీ 23 రైతులు పండించిన యాసంగిలో వరిధాన్యం కొనుగోళ్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మోతిలాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 1లక్ష 55 వేల ఎకరాల్లో రైతులు పండించిన 4 లక్షల 30వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో దిగుబడి కానున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేసిందని తెలిపారు. ఈ యాసంగిలో 3లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని జిల్లా పౌరసరఫరాల నుంచి కొనుగోలు చేసేందుకు జిల్లాలో ఆ రకమైన ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. రైతులు ధాన్యం కేంద్రానికి తెచ్చిన తరువాత తేమశాతం చూసి టోకెన్ ఇవ్వాలన్నారు. ఏఈవో టోకెన్ ఇచ్చిన రైతుల ధాన్యాన్ని మాత్రమే సేకరించాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఏ కొనుగోలు కేంద్రానికి కేటాయించిన ధాన్యం అదే మిల్లులకు అందజేయాలని ఆదేశించారు. అలా చేయని పక్షంలో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రంలో 580 బస్తాలు వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీ ట్రాన్స్‌పోర్ట్ కి కాల్ చేస్తే లారీ పంపడం జరుగుతుందన్నారు. ప్రతి సెంటర్‌కి ట్యాబ్ ఆపరేటర్ తప్పనిసరి ఈ సీజన్లో వరి క్వాంటిటీ లారీలో పంపేటప్పుడు పాత గన్ని సంచులు కాకుండా కొత్త గన్ని బ్యాగులు ఉపయోగించాలని దొడ్డు ధాన్యం సన్న ధాన్యం వేర్వేరుగా పంపాలని ట్రాక్ చిట్టిపై రాయాలని సూచించారు. యాసంగి వరిధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు లాభసాటిగా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షుడు జూలూరి రమేష్ మాట్లాడుతూ.. జిల్లాలోని మిల్లర్లకు కేటాయించిన వారిగానే వరి ధాన్యాన్ని సరఫరా చేయాలన్నారు. తేమశా తం లేకుండా నాణ్యమైన వరిధాన్యాన్ని అధిక తూకం లేకుండా రైతులకు నష్టం కలిగించకుండా కొనుగోలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు సంబంధిత శాఖల జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బాలరాజ్, డీఆర్డీవో నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలమణి, ఐకేపీ అదనపు పీడీ లక్ష్మీనారాయణ, మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు, కార్యదర్శి నవీన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పీఏసీఎస్, ఐకేపీ సెంటర్ ఇన్చార్జిలు ఏఈవోలు, ఏవోలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



హామీలను అమలు చేయాలి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వి.వెంకటయ్య



నవతెలంగాణ - తిమ్మాజీపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చినహామీలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వి.వెంకటయ్య అన్నారు. ఇంటింటికీ సీపీఐ పాదయాత్రలో భాగంగా ఐదోరోజూ శుక్రవారం మండల కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సీపీఐ యాత్రను ఉద్దేశించి వారు మాట్లాడారు.. కేంద్ర, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా చేయడంలో విఫలంమైందని, అధికారంలోకి వస్తే విదేశాల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని వెలికితీస్తామని ఆ ఊసే ఏత్తడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన అన్నారు. నూతన రేషన్ కార్డులు నూతన పింఛన్లు భూములకు పట్టాలు దళితులకు డబల బెడ్రూం ఇండ్లు పేదలకు మూడెకరాల్లో భూమి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్‌లోన్లు ఇవ్వాలని ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ ఖాజమైనుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రేమ్‌కుమార్, నరేష్, ప్రజానాట్యమండలి కళాకారుల బృందం, నాయకులు పాండు, భాస్కర్‌నాయక్, ప్రశాంత్, యాదయ్య పాల్గొన్నారు.

పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు

- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

సీసీ కెమెరాల వినియోగం గొప్పదని, ఏ సంఘటన జరిగిన సీసీ కెమెరాలు ద్వారా తెలుస్తుందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఎస్పీ మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, మహిళలకు సీసీ కెమెరాలు, దొంగతనాలపై పోలీస్‌స్టేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రతీ షాప్, ఇళ్లు, కాలనీలు, స్కూల్, కాలేజీల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మీకు మీరే భద్రత అని పేర్కొన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు తన వంతుగా రూ. 10 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. పట్టణంలో మొత్తం 60సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మనోహర్, మునిసిపల్ చైర్మన్ నరసింహగౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి అరుణ, కౌన్సిలర్లు, డీఎస్పీ కృష్ణకిషోర్, సీఐ అనుదీప్, ఎస్ఐలు గోవర్ధన్, శివానందంగౌడ్, గురుస్వామీ, పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆన్లైన్లో గురుకుల ప్రవేశ పరీక్షల హాల్‌టికెట్లు

అచ్చంపేట రూరల్: గురుకుల పాఠశాలలో ఐదోతరగతి ప్రవేశ పరీక్షల హాల్ టికెట్లను గురుకుల విద్యాలయాల సంస్థ వెబ్‌సైట్ టీస్ డబ్ల్యూ ఆర్ఈఐఎస్-ఎసీ ఇన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని మహబూబ్నగర్ ఈస్ట్ ఆర్‌సీవో వనజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో నిర్వహిస్తున్న ఐదోతరగతి ప్రవేశాలకు వీటిని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్లోడ్ చేసుకుని ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే పరీక్షలకు హాజరుకావాలని కోరారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే టాలెంట్ టెస్ట్

- డీఈవో గోవిందరాజులు



కందనూలు: జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎస్సీ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో విజేతలకు బహుమతులను స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో అభినందర సభ నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షుడిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తా రసింగ్ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా డీఈవో గోవింద రాజులు హాజరయ్యారు. వారు సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజ నాత్మకతను వెలికితీయడం కోసం విద్యార్థులలో భయాందోళనలను పోగొట్ట డానికి ఈ ఒకపరీక్షలు ఉపయోగపడుతున్నాయని, ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదివి పోటీ ప్ర పంచంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. జిల్లాస్థాయి ప్రథమ బహుమతి నిఖితగౌడ్, గీతాంజలి స్కూల్ రెండో బహుమతి సాయి, మేధాప్స్ శ్రీ చైతన్య స్కూల్ మూడో బహుమతి నజియాహాజం, శ్రీ సత్యసాయి విద్యావి హార్ కొల్లాపూర్ ఈ బహుమతుల్ని డీఈవో గోవిందరాజులు చేతుల మీదుగా అందజేశారు. మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, రామకృష్ణ పాల్గొన్నారు.

నాలుగు గంటల్లో ఛేదించిన పోలీసులు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, అన్నివేళలా ప్రభుత్వం, పోలీస్ శాఖ తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పట్టణంలో టీచర్స్ కాలనీలో మహిళా మెడలోని గొలుసును దొంగతనం చేసిన వ్యక్తిని స్థానిక పోలీసులు కేవలం 4 గంటల్లోనే చేధించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. టీచర్స్ కాలనీలోని బాధిత మహిళను పరామర్శించి, సంఘటన జరిగిన విధానాన్ని తెలుసుకు న్నారు. అదేవిధంగా బాధిత మహిళలకు ప్రభుత్వం తరఫున వైద్యసహాయం చేయిస్తామని హామీఇచ్చారు. ఈ సందర్భంగా వెంటనే కాలనీవాసులతో సమావేశాన్ని నిర్వహించి భరోసా కల్పించారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని అభినందించి సత్కారం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పోలీస్‌శాఖ వారిని శాలువాతో సత్కరించారు. .ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బలుస అరుణ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, సీఐ అనుదీప్, ఎస్సై గోవర్ధన్ పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయండి

కల్వకుర్తి టౌన్: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాలను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమాజానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మే 1 నుంచి 7 వరకు మే డే వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఈ వారో త్సవాలలో కార్మికులు కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి ఈశ్వర్, కోశాధికారి అశోక్, మల్లేష్, దశరథం పాల్గొన్నారు.

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై

ధరూర్ : ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని గద్వాల రూరల్ ఎస్సై బీ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రామ శివారులోని చెరువుల, కుంటలకు, బావులకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈత నేర్చుకునేందుకు పట్టణకేంద్రంలో స్విమ్మింగ్ పూల్ అందుబాటులో ఉంటా యని శిక్షకులైన వారి సమక్షంలో ఈత నేర్చుకో వాలని సూచించారు.క్రీడల్లో శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తే క్రీడా కోట కింద ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు.

ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి : ఎస్పీ

నారాయణపేట టౌన్ : ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సూచించారు. ఈద్గాల దగ్గర, మసీదుల దగ్గర ప్రతిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రజలకు ట్రాఫిక్ డ్రైవర్స్ అండ్ పాయింట్స్ పెట్రోలింగ్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోదర భావం, సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలు, ఫేస్బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ తదితర వాటిలో ఒకరిని కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని సూచించారు. అలా చేసిన వారికి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతి స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.

ముఖ్య కూడళ్లలో తనిఖీలు

రంజాన్ పండుగను పురస్కరించుకుని పేట జిల్లా కేంద్రంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. ముఖ్య కూడళ్లు, బువ్వమ్మ దర్గా వద్ద బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. సీఐ రవిబాబు, ఎస్సై సురేష్ , పోలీసులు బువ్వమ్మ గుట్ట, ఈద్గా, మసీదుల వద్ద ముందస్తుగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా పోలీసు బందోస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి





గట్టు : హమాలీల కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హమాలీ సంఘం అధ్యక్షుడు జంగిటి బీహార్ నరసింహులు కోరారు. శుక్రవారం మండలంలోని మాచర్ల గ్రామంలో గాంధీచౌక్‌లో అందుకు సంబంధించిన పోస్టర్ల విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలన్నారు. 55 సంవత్సరాలు వయసుపై పడిన హమాలీలకు నెలకు రూ.6000లు పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం సంబం ధమున్న మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై బేవరేజ్ ఎఫ్‌సీఐ స్టేట్ పేరు హౌసింగ్ కార్పొరేషన్ హమాలీలకు 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఐఎల్‌ఓ తీర్మానం ప్రకారం 50 కేజీలకు మించిన బరువు నిర్దేశించాలన్నారు. పని భద్రత, కనీస వేతనం, గుర్తింపు కార్డులు,యూనిఫామ్ , ప్రమాద బీమా , ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోని రాయపురం నరసింహులు, జెంగిటి నరసింహులు, షేక్పల్లి రాజప్ప , మౌలాలీ , తిమ్మప్ప , రామకృష్ణ , వెంకటేష్ పాల్గొన్నారు.

ఉండవల్లి : ఈ నెల 29న హమాలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో హైదరాబాదులోని కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం చౌరస్తాలోని ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 29న చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు వెంకట రాముడు, నరసింహ , వెంకటేశ్వర్లు , నాగరాజు , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

- నడిగడ్డ పోరాట సమితి జిల్లా చైర్మన్



గట్టు /దరూర్ : కేటి దొడ్డి మండలం కేంద్రంలో వీవోఏలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగల్లా రంజిత్ కుమార్ వారికి మద్దతు తెలిపి మాట్లాడుతూ వీవోఏలకు రూ. 3900ల వేతనం కుటుంబ పోష ణకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర కార్మిక చట్టం ప్రకా రం.. రూ. 26000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభు త్వం కేవలం రూ.3900లు చెల్లిస్తున్నట్లు వాపోయారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ. 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు.సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇ వ్వాలని,వీవోఏలకు వచ్చే జీతం నేరుగా వీవోఏల అకౌంట్‌కి జమజేయాలని కోరారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించా లని అన్నారు. సేర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని, వీవోఏల గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ వీఓఏ ల సమ్మెలో పాల్గొని మద్దతు ప్రకటించి మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కార్యక్రమంలోని నడిగడ్డల హక్కుల పో రాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, వీవోఏలా అధ్యక్షు తిమ్మప్ప, వీవో ఏలు కిరణ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడుపొద్దు

- సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్



ధరూర్ : మద్యం తాగి వాహనాలు నడుపొద్దని సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానుయేల్ అన్నారు. శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 16 మందికి గద్వాల జిల్లా ఎస్పీ కే. సృజన ఆదేశాల మేరకు.. గద్వాల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో సాయుధ దళ డీఎస్పీ పట్టుబడ్డ వాహనదారుకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సాయుధ దళ డీఎస్పీ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. డ్రైవింగ్ సమయంలో ఏకాగ్రత ఎంతో అవసరమని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. లేదంటే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమించి రోడ్లపై వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సులు, ఆటోలకు ప్రత్యేకంగా స్టికర్లను అతికించి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.ఆటో డ్రైవర్లు, వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోలో లౌడ్ స్పీకర్స్ ను నిషేధించాలని సూచించారు. తప్పనసరిగ్గా ఇన్సురెన్స్ సదుపాయం కలిగి ఉండాలని, వేగంగా ప్రయణించడం వలన కలిగే నష్టాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ వాహనదారులు పాటించాల్సిన నిబంధనలు, పాదచారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి పాఠశాల, కళాశాలకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి నిబంధనల ప్రకారం ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధిస్తున్నట్లు వివరించారు. ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని, హెల్మెట్ వాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఎం రాష్ట్ర నాయకులు ఎం.వీ రమణ



ధరూర్ : రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ. రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో ఈదన్న అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 5 రోజులుగా ఐకేపీ వీఓఏ లు సమ్మె చేస్తున్నా వారిని పట్టించుకోవడంలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం వారితో చర్చలు జరిపి స మస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని విద్యుత్ కార్మికుల సమస్యలను స్నేహ పూర్వక వాతావరణంలో పరిష్కరించాలే తప్పా వారిని బెదిరింపులకు గురిచేసి సమ్మె విరమణ ఒప్పందంపై సంతకాలు చేయించడం తగదన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ తో సంబంధం ఉన్న వారు ఏ హోదాలో ఉన్న వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో ఆటలాడే ఇలాంటి ఘటనలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మతోన్మాద పార్టీలు ప్రజల మధ్య విభజన, విద్వేష రాజకీయాలు సృష్టించే ప్రయత్నం జరుగుతున్నదని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి లౌకిక స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జోగులంబా గద్వాల జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వివిధ రిజర్వాయర్‌లు ఆర్‌అ ండ్‌ఆర్ సెంటర్‌ల కింద భూములు, ఇండ్లు కోల్పోయిన వారికి మాత్రమే స్థలాలు కేటాయించారని, వారి వారసులు ప్రస్తుతం స్థలాలు లేక కుటుంబ ఘర్షణలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి, స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులు పేదలకు కాకుండా అనర్హులకు కట్టబెడుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దేవదాస్ , జీ. రాజు , రమేష్ , మద్దిలేటి, ఉప్పేర్ నర్సింహా లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల తొలగింపు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : ఓటర్ల తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను మరోకసారి పరిశీలించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒకే ఓటరు పేరు వేర్వేరు చోట్ల నమోదయి ఉంటే ఒకటి కంటే ఎక్కువ కలిగినవి, మరణించినవి, ఓటర్లు స్థానికంగా లేకుండా ఇతర ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించి నట్లయితే తొలగించిన పేర్లను పునః పరిశీలి ంచాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వెళ్లి తీసుకున్న వివ రాలను కలెక్టర్ పరిశీలించారు. పేర్ల తొలగింపులో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని మరణించిన ఓటర్ల పేర్లు తొలగించడానికి మరణ ధ్రువీకరణ పత్రం ఫారం7, పరిశీలించాలని అన్నారు. తొలగించిన వాటి వివరాలను ఆయా పార్టీ నాయ కులకు అందజేయాలన్నారు. స్థానికంగా లేకుండా పోయిన టువంటి విషయంలో సంబంధిత చిరునామాకు నోటీసు పంపించి పూర్తి విచారణ అనంతరమే వారి పేరు తొలగించాల్సి ఉంటుందని అన్నారు. ఫారం -6 కొత్త ఓటర్ నమోదు కోసం, 6ఏ ఎన్‌ఆర్‌ఐ ఓటర్ల నమోదుకై పుట్టిన తేదీ నమోదుకై వినియోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర నాయక్, తాహసీల్దార్ దానయ్య, డీటీ మధుసూదన్, సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ న్యాయసేవా కేంద్రం ఏర్పాటు

- అదనపు జిల్లా జడ్జీ అనిరోద్ క్రిష్టియన్



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు అదనపు జిల్లా న్యాయ మూర్తి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అదనపు జిల్లా జడ్జీ, మున్సిపల్ సివిల్ జడ్జీ కవితాదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జీ ప్రభాకర్, మండల జెడ్పీటీసీ పద్మ వేంకటేశ్వర రెడ్డి హాజరై మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ ప్రతివ్యక్తికి కూడా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో న్యాయశాఖ తన పరిధిని విస్తరిస్తూ పోతుందని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాం తా ల్లో ఉండే పేద రైతులకు న్యాయపరమైన చిక్కులు ఏర్పడితే వారు ఎక్కడ సంప్రదించాలి.. ఎవరిని సంప్రదించాలనే దిక్కుతోచనిస్థితిలో పడిపోతా రన్నారు. ప్రైవేటు లాయర్లను నియమిం చుకొని కోర్టుకు వెళితే వేలల్లో ఫీజులు చెల్లించాల్సి ఉంటు ం దని. ఈ ఫీజులకు భయపడే రైతులు న్యాయాన్ని పొందలే కపోతున్నారు. ఈఅంశాలను గుర్తించిన రాష్ట్ర న్యాయశాఖ అధికారులు రైతుల చెంతకే న్యాయ వ్యవస్థ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ధరూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కేంద్రాల ద్వారా రైతులకు చేరు వలో ఉండి వారికి సంబం ధించిన భూవి వాదాలు, పంట కొనుగోలు, విత్తనాలు, పురుగుల మందు కొనుగోలు వంటి అంశాల విషయంలో ఏదైనా న్యాయపరమైన సమస్యలు ఏర్పడితే వాళ్లకు ఉచితంగా సేవలు అందించేందుకు న్యాయశాఖ ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు తమ వ్యవసాయానికి సంబంధించి భూముల చిక్కులు , న్యాయ సేవలు పొందాలనుకుంటే ఈ కేంద్రానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జీ ప్రభాకర్,బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఏడీఏ సంగీత, లక్ష్మీ, మండల వ్యవసాయ అధికారిని శ్రీలత, ఎస్ఐ శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ దౌలన్న, ఏఈఓలు నరసింహ, శివరాజ్, రోహిత్.. స్వరూప, నాగవేణి, మాధురి, రైతులు పాల్గొన్నారు.

పిల్లల బాధ్యత అంగన్‌వాడీ టీచర్లదే : సీడీపీఓ



గట్టు : మండలంలోని బల్గేరా గ్రామంలో సీడీపీఓ కమల దేవి, సూపర్‌వైజర్ వాసంతి అంగన్‌వాడీ టీచర్ల సమావేశం నిర్వహించారు. పిల్లలబరువు , ఎత్తులపై అవగాహన కల్పిస్తూ టీ చర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలపై శ్రద్ధ వహించాలని అన్నారు. రిజిస్టర్ నిర్వహణ లో జాప్యం చేయకూ డదని పేర్కొ న్నారు. వేసవికాలంలో గర్భిణులు, బాలి ంతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అంగన్వాడీకి వచ్చే పిల్లల జాగ్రత్త చూసుకో వాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్లదేనని అన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ టీచర్లు,గర్భిణులు, బాలింతలు తదిత రులు పాల్గొన్నారు.



ఊట్కూర్ : అంగన్‌వాడీ సెంటర్లు చిన్నారుల్లో వెలుగు నింపుతుందని సెంటర్‌లలో చిన్నారులకు అక్షరాలు నేర్చుకుంటారని ఓబ్లాపూర్ సర్పంచ్ శంకరమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని ఓబ్లాపూర్‌లోని మినీ అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లల తో ఆమె మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుంది.. కూరగా యలు ఏమి వండిస్తున్నారు అని పిల్లలను అ డిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందియు పౌ ష్టికాహారం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చూడాలని అంగన్వాడీ టీచర్లకుసూచించారు. కేంద్రంలోని పిల్లలతో పలకలపై రాయించి వారితో చదివించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అగ్గి తెగులు నుంచి పంటను కాపాడాలి : టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి

మల్దకల్ : వరిపైరుకు సోకిన అగ్గి తెగులు నుంచి పంటలను కాపాడాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజిపేట రాములు అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు మండలాలలో వరిపైర్లను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిశీలించారు.గద్వాల మండలం చేనుగొని పల్లి గ్రామంలో రైతు వెంకటన్న వ్యవసాయపొలంలో వరి సాగు చేయగా అగ్గి తెగులు సోకి మూడెకరాలు పంట నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఈ సందర్భంగా రాములు పంట పొలాలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి టీడీపీ ఎనలేని కృషి చేసిందని టీడీపీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గంజిపేట రాములు అన్నారు. శుక్రవారం గద్వాల మండలం చేనుగొనిపల్లి గ్రామంలో టీడీపీ





సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభి వృద్ధి చెందాలంటే టీడీపీని బలప ర్చా లని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుల్లయ్య గౌడ్, వెంకటన్న, నరసింహులు , నాగరాజు పాల్గొన్నారు.

గట్టు మండలంలో 'కంటివెలుగు'



గట్టు : మండలంలోని అరగిద్ద, తారాపురం , ఇందువాసి గ్రామాల్లో కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం 444 మందిని పరీక్షించి 26మందికి రీడింగ్ అద్దాలు అందజేసి, 29 మందికి అద్దాల కోసం ఆర్డర్‌కు పంపామని కంటివెలుగు వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తారాపురం సర్పంచ్ మల్లన్న గౌడ్ అరగిద్దలో డాక్టర్ తిమ్మప్ప, ఏఎన్ఎం రేష్మ, ఆశాలు పాల్గొన్నారు. ఇందువాసిలో డాక్టర్ నరసింహులు, స్వర్ణలత, సూపర్ వైజర్ మసూద్, ఏఎన్ఎం ఈశ్వరమ్మ, తారపురంలో డాక్టర్ సౌజన్య, బాలమ్మ, సూపర్ వైజర్ లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

836 మందికి కంటి పరీక్షలు



ఊట్కూర్ : కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల్లో 18 సంవత్సరాలు పైబడిన 836 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు మల్లేపల్లి సర్పంచ్ మాణిక్యమ్మ, వైద్యాధికారులు, సిబ్బంది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 836 మందిలో 124 మందికి దగ్గర చూపు అద్దాలు అందజేశామని, 152 మందికి దూరం చూపు అద్దాల కోసం ఆర్డర్ చేశామని పేర్కొన్నారు. ఆపరేషన్ నిమిత్తం 75 మందిని రెఫర్ చేసినట్లు తెలిపారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట



మల్దకల్ : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నాదని ఎంపీపీ వై.రాజారెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని బిజ్వారం గ్రామంలో రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులమతాలకు అతీతంగాఅనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. తెలంగాణలో జరిగే పండగలకు ప్రభుత్వం దుస్తులు పంపిణీ చేస్తుందని అన్నారు. మైనార్టీల అభివృద్ధికి వారి పిల్లలు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రత్యేకంగా మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.రంజాన్ పండుగను సోదర భావంతో భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా జరుపు కోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జహీర్, గౌస్, నబి, రజాక్, గాజుల కతాల్‌సాబ్, హు స్సేన్, చాంద్‌పాషా, సుభాన్, అనీఫ్, చికెన్ రఫీ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో.. బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి

ధరూర్ : మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకొని ఇఫ్తార్‌విందులో సీనియర్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో ఫ్రూట్స్ అందజేశారు.

పేదలకు ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు బీ. యాదగిరి

నారాయణపేట టౌన్ : రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా పార్టీ నాయకులు బీ. యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ప్రజాపంథ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటీ సర్వే కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలంలోని కోటకొండలో గొల్ల గిరి వీధిలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా బీ.యాదగిరి మాట్లాడుతూ ఇల్లు లేని పేద ప్రజల ఇంటికీ వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని వారికి రాష్ట్ర ప్రభుత్వమే ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. సొంత స్థలాలు ఉన్నవారికి పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సలీం, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతు, పి వై ఎల్ గ్రామ కార్యదర్శి చుక్క సాయి, మహిళలు పాల్గొన్నారు.

